ఫిబ్రవరిలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

మాట్లాడుతున్న జెసి కూర్మనాథ్

నెల్లూరు :ఫిబ్రవరి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వరిధాన్యం సేకరణ జరగనున్న నేపథ్యంలో రైస్ మిల్లర్ల ప్రమేయం లేకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ల ప్రారంభించాలని సంయుక్త కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జెడిపి సమావేశ మందిరంలో ధాన్యం సేకరణ పై జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన టెక్నికల్ అసిస్టెంట్స్, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ (ప్రొక్యూర్మెంట్ సపోర్ట్ ఏజెన్సీ) వారి అందరికి ధాన్యం కొనుగోలు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో జిల్లా పౌరసరఫరాల అధికారి టి వెంకటేశ్వర్లు, ఎస్. ఈశ్వర్ రావు, వ్యవసాయ శాఖ అధికారి వై. రాధ జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారి ఇబ్రహీం, సహాయ పౌరసరఫరాల అధికారి డి. అంకయ్య పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

కోర్టులో ఫైళ్ల చోరీ కేసులో

సిబిఐ స్పీడ్..!

కోర్టు వెలుపల మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

- ఉత్కంఠ రేపుతోన్న విచారణ
- మళ్లీ 'సోమిరెడ్డి' విచారణకు హాజరు
- కాకాణి తప్పించుకోలేరు : సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు కోర్టులో దొంగతనంకు సంబందించి సిబిఐ విచారణ వేగవంతం చేసింది. ఇప్పటికే రెండుసార్లు విచారణకు హాజరైన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మూడోసారి బుధవారం మళ్లీ హాజరయ్యారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సిబిఐ అధికారులను కలిశారు. నకిలీ డాక్యుమెంట్ల కేసు నుంచి తప్పించుకునేందుకు కాకాణి చేసిన ప్రయత్నమని సామాన్యుడికి కూడా స్పష్టంగా అర్థమైపోతోంది. రెండు గంటల పాటు ఆయన వద్ద 161 స్టేట్‌మెంట్ అధికారంగా తీసుకున్నారు. ఈకేసుకు సంబంధించి దాదాపు విచారణ ఓ కొలిక్కివచ్చినట్లు తెలుస్తోంది. చెన్నయ్ సిబిఐ ఎస్‌పి స్థాయి అధికారి విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం హైకోర్టుకు వివరాలు సమర్పించే అవకాశాలున్నాయి. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై ఆయన కుటుంబంపై సర్వేపల్లి ఎంఎల్‌ఎ కాకాణి గోవర్ధన్‌రెడ్డి 2019లో ఆరోపణలు చేశారు. సింగపూర్, మలేషియా దేశాల్లో వెయ్యి కోట్ల రూపాయల ఆస్తులున్నాయని, కుటుంబ సభ్యులు వివిధ కంపెనీల్లో డైరెక్టర్లుగా ఉన్నారని, బహిరంగ విమర్శలు చేశారు.అప్పట్లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కేసు పెట్టారు. ఇది కోర్టులో నడుస్తోంది. ఈ సమయంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రి అయిన వెంటనే కోర్టులో దొంగతనం జరిగింది. కేసు విషయం అటుంచితే కోర్టులో దొంగతనం ఇప్పుడు సమస్యగా మారింది. దానికి సంబంధించే జిల్లా జడ్జి హైకోర్టు చీఫ్ జడ్జికి 200 పేజీలు నివేదిక రాశారు. హైకోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. జిల్లా చరిత్రలో సిబిఐ కేసు ఇదే. రాజకీయ నేతల మధ్య యుద్ధంగా మారడంతో ఏం జరుగుతుందోననే ఆసక్తి ప్రజల్లో ఉంది. సిబిఐ విచారణ వేగంగా సాగుతోంది. ఈ కేసులో ఎలాంటి శిక్ష పడుతుంది. ఏం జరుగుతోంది అనేది ప్రజల్లో ఉత్కంఠ రేపుతోంది.

కాకాణి ఈ కేసు నుంచి తప్పించుకోలేరు

టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ఈ కేసులో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తప్పించుకునే పరిస్థితులు లేవని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మూడో సారి సిబిఐ విచారణకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు గంటల పాటు సాగిన విచారణలో నా దగ్గర 161 స్టేట్‌మెంట్ అధికారికంగా తీసుకున్నారన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి గొప్పతనాలను సిబిఐ అధికారులకు వివరించానని, ఓపికగా రికార్డ్ చేసుకున్నారని తెలిపారు. తాను పెట్టిన నకిలీ డాక్యుమెంట్ల కేసుతో పాటు సివిల్, క్రిమినల్ డిఫమేషన్ కేసుల్లో ఆయన తప్పించుకోలేరన్నారు. న్యాయ వ్యవస్థ ప్రతిష్టకే కీలకమైన కోర్టులో దొంగతనం కేసులోనూ అసలు తప్పించుకోలేని పరిస్థితి లేవన్నారు. కుక్కలు అరవడం, 17 కోర్టులు, 20 వేల ఫైళ్లలో కేవలం కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంబంధించిన కేసు ఫైలునే ఫ్లాట్ ఫారంపై తిరిగే దొంగలు ఎత్తుకెళ్లారంటే...ఏం జరిగిందో సామాన్యుడికి కూడా స్పష్టంగా అర్థమైపోతుందన్నారు. తాను చెబుతున్నది జ్యోతిష్యం కాదని, ...జరగబోయే వాస్తవం చెబుతున్నాని తెలిపారు. మొదటి కేసులతో పాటు ఇప్పుడు ఈ కేసులోనూ కాకాణి తప్పించుకోలేరని, ..ఆయనకు శిక్షపడటం ఖాయమేనన్నారు. కాకాణికి ఈ కేసులు కొత్తకాదని,.. ఆయన ఒక హాబిట్యువల్ అఫెండర్‌గా మారి పోయాడని విమర్శించారు. గతంలోనూ విషపూరిత నకిలీ మద్యంకు సంబంధించి నాలుగు కేసుల్లో నిందితుడిగా ఉన్నారని, ..నకిలీ పత్రాల కేసు ఒకటి..పాండిచ్చేరిలో అల్లుడు పెట్టిన కేసు కూడా ఒకటుందని, .విశ్రాంత ఉద్యోగుల ఇళ్ల ప్లాట్ల కబ్జాలోనూ నిందితుడుగా ఉన్నారని తెలిపారు. ఫొటోల మార్ఫింగ్ చేసి దుష్ప్రచారం చేయడం లోనూ ఆయన నిష్ణాతుడని...తాను ఒక పోలీసు అధికారితో కూర్చుని ఉన్న ఫొటోని మద్యం గ్లాసుతో ఉన్నట్టు మార్ఫింగ్ చేశారన్నారు. కలెక్టర్ ధైర్యం చేసి ఈ క్షణంలో వావిలేటిపాడులో సర్వే చేయించినా విశ్రాంత ఉద్యోగులు కష్టపడి కొనుగోలు చేసుకున్న ఫ్లాట్లు వారికి దక్కుతాయని కోరారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో అధికారులకు అంత ధైర్యంలేదన్నారు. ఆనం, నేదురుమల్లి వంటి పెద్దపెద్ద కుటుంబాల వారితోనే కాకుండా రాజశేఖర్ రెడ్డితోనూ రాజకీయ పోరాటాలు చేశామని, ఏనాడు వ్యక్తిగతంగా తీసుకోలేదని,.. రాజకీయ ప్రత్యర్థులు బతకకూడదని, వారితో పాటు వారి కుటుంబసభ్యులు ప్రతిష్టను దెబ్బతీయాలని ఎప్పుడూ అనుకోలేదన్నారు. ఇప్పుడు అలాంటి పనిచేస్తున్న రాజకీయనాయకుడిగా జిల్లా చరిత్రలో తొలిసారిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉంచిపోతారన్నారు. జిల్లా చరిత్రలో తొలిసారిగా సిబిఐ అధికారులు వచ్చి దర్గామిట్టలోని ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌ను క్యాంప్ కార్యాలయంగా మార్చుకుని విచారణ జరిపే పరిస్థితి వచ్చిందన్నారు. వ్యక్తి కాకాణి..తన నేరాలతో జిల్లా ప్రజలందరూ తలవంచుకునే పరిస్థితి తెచ్చాడు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

లిఫ్టులకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని సర్వజన ప్రభుత్వ వైద్యశాల లో గత 20 రోజుల నుంచి లిఫ్టులు మరమ్మత్తులకు గురికావడంతో వైద్యచికిత్సల నిమత్తం వచ్చే రోగుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం, డివైఎఫ్ఐ రూరల్ కమిటీలు వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ వి.సిద్దినాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశాయి. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాటాడుతూ నూతనంగా నిర్మించిన నాలుగు అంతస్తులలో 20 రోజుల నుండి లిఫ్ట పనిచేయడం లేదని రోగులు వారి సహాయకులు కిందకి పైకి ఎక్కలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థోపెటిక్ విభాగం 4వ అంతస్తులో ఉన్నందున రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అడ్మిట్ అయిన వారి పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రోగుల సమస్యను అర్థం చేసుకొని తక్షణమే పనిచేయని లిఫ్టులకు మరమ్మత్తులు చేయించి రోగులకు లిఫ్టుల సేవలను అందజేయాలన్నారు. స్పందించిన సూపరింటిండెంట్ జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, కొండా ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, మాలకొండయ్య గారు, డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండె కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు ఖాజా పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 26వ తేదీ నుంచి నగర పాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు కమిషనర్ హరిత తెలిపారు. అన్ని వాణిజ్య కేంద్రాలు, కమర్షియల్ భవనాలు, దుకాణాల ప్రాంగణాల్లో 120 మైక్రోన్ల కన్నా తక్కువ పరిమాణం కలిగిన ప్లాస్టిక్ వినియోగంపై నిషేధ ప్రకటన తప్పనిసరిగా

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట అంగన్‌వాడీలు ధర్నా

ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-నెల్లూరు

అంగన్వాడీలకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అందజేయాలని, పేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని అర్బన్ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలు పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవలు అందిస్తున్నారన్నారు. ఇప్పటికి అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించడంలో విఫలమైందన్నారు. మరి కొన్ని కేంద్రాల్లో అసలు విద్యుత్ సౌకర్యం కూడా లేదని విద్యుత్ సౌకర్యం ఉన్న ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదన్నారు. టి ఏ లు గత 8 సంవత్సరాలుగా చెల్లించడం లేదని వైయస్సార్ సంపూర్ణ పోషణ అమలుకు కొన్ని ప్రాజెక్టులు గత 6 నెలల నుండి కాన్వెంట్స్ బిల్లు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు పంపిణీ చేసిన సెల్‌ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడం కారణంగా ప్రభుత్వం సూచించిన రకరకాల యాప్‌లతో పని మరింత భారమౌతుందన్నారు. ఈ సమస్యలకు పరిష్కారం కోసం ఫిబ్రవరి 6వ తేదీ కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నాలో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన నిత్యవసర వస్తువులు సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో ప్రభుత్వం ఐసిడిఎస్ కు బడ్జెట్ కేటాయింపు తగ్గించడం దారుణమన్నారు. సిఐటియు నగర రూరల్ అధ్యక్షులు ఎ శ్రీనివాసులు, కొండ ప్రసాద్, సిఐటియు నాయకులు బత్తల కష్ణయ్య, ఆర్ శ్రీనివాసులు, దేవతాటి సంపత్ కుమార్, అంగన్వాడీ నాయకులు సంపూర్ణమ్మ, రజిని, కుమారి, స్వర్ణలత, సురేఖ, విజయలక్ష్మి, కామాక్షి, పద్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

ఉలవపాడు :అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఉలవపాడు ప్రాజెక్టు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నా కు ప్రాజెక్ట్ సహాయ కార్యదర్శి బి.మార్తమ్మ అధ్యక్షత వహించింది. సిఐటియు జిల్లా నాయకులు జివిబికుమార్ పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీలకు చాలీచాలని వేతనాలు ఇస్తూ రకరకాల యాప్ పేర్లతో పనిభారం పెంచారన్నారు. అంగన్‌వాడీలకు ముఖ ఆధారిత హాజరు నుంచి మినహాయింపునివ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఉలవపాడు సిడిపిఒ విజయ కుమారి కి వినతి పత్రం సమర్పించారు. ధర్నాకు సిఐటియు ఉలవపాడు మండల అధ్యక్ష, కార్యదర్శులు వాకా లతారెడ్డి, ఎస్.డి. గౌస్ బాషా, ఏ.పీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్. ఇందిరావతి, ఎం పద్మజ, సుభాషిణి, ఎస్కె పద్మజ, సురేఖ, యశోద, రమణ నాయకత్వం వహించారు.

ఉలవపాడులో...

మినుముల కోనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు వ్యవసాయ మార్కెట్ కార్యలయంలో మినుములు కొనుగోలు కేంద్రాన్ని నెల్లూరు మార్క్ ఫెడ్ డి ఎం. పవన్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ మినుములు జిల్లాలో ఎడాదికి రెండు సార్లు పండిస్తారన్నారు. ఇక్కడ ప్రారంభించిన మినుములు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమీటి కార్యదర్శి శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ ఎడి ఎం.శేషగిరి, వైసిపి నాయకుల గణేశం గంగి రెడ్డి, ఇంటూరి హరిబాబు, తోకల కోండయ్య, రైతులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు రైతు సమస్యల పరిష్కారం కోరుతూ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు :రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు నగరంలో నిర్వహిస్తున్న వాహన ర్యాలీ ని జయప్రదం చేయాలని సిపిఎం రూరల్ కమిటీ పిలుపు నిచ్చింది. బుధవారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేసింది. రైతులు పండించిన ధాన్యానికి శాశ్వత గిట్టుబాటు ధరలను అమలు చేయాలని , రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు దొడ్డిదారిని అమలు చేస్తూ రైతులను అనేక ఇబ్బందులు గురిచేస్తున్న నేపథ్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. డివైఎఫ్ఐ, ఎస్ ఎఫ్ ఐ, సిఐటియు, ఆటో కార్మిక సంఘం, ఆవాజ్ తదితర సంఘాల నుండి రూరల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు వాహనాలతో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

అంబేద్కర్‌కు నివాళి

తోటపల్లిగూడూరు :వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యాంగాన్ని ఖునీ చేస్తోందని ఎస్‌ఆర్కె వ్యవస్థాపక అధ్యక్షులు రామకష్ణ విమర్శించారు. బుధవారం తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీ మహాలక్ష్మి పురంలో ప్రజాచైతన్య సభ జరిగింది. రామకష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్ ఎన్ బి ఎస్ జిల్లా అధ్యక్షులు తేలు మేటి చిన్న సంస్థ ప్రతినిధులు నెల్లిపూడి వెంకటేశ్వర్లు, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఊటుకూరు అవినాష్, జిల్లా యువజన అధ్యక్షులు జగన్, మహిళా నాయకురాలు సుహాసిని పాల్గొన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

పొదలకూరు :పొదలకూరు పట్టణంలో సోమవారం నుంచి ఐదు రోజుల పాటు జరిగే శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడో రోజైన బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి శోభాయాత్ర అంగరంగ వైభవంగా, కన్నులపండువగా జరిగింది.

యువకుడు మృతి

పొదలకూరు :మద్యానికి బానిసై కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన యువకుడు చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. పోలీసుల వివరాల మేరకు మండలంలోని ఇనుకుర్తిలో దేవరా యపల్లి సురేష్ అనే యువకుడు మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో కుటుంబ కలహాలు నెలకొన్నాయి. భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో మన స్థాపానికి గురైన ఆ యవకుడు ఈనెల 21వ తేదీన మద్యంలో పురుగుల మందు కలుపుకుని తాగాడు. విషయం తెలుసుకున్న బంధువులు హుటాహుటిన అతనిని పొదలకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స అందజేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొం దుతూ బుధవారం మతి చెందాడు. మతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కరిముల్లా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డిగ్రీ పరీక్షలకు 1034 మంది గైర్హాజరు

వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ పరిధిలోని అనుబంధ కళాశాలలో బుధవారం జరిగిన డిగ్రీ మూడో, ఐదో సెమిస్టర్ పరీక్షలకు మొత్తం 1034 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల నిర్వహణ అధికారి ప్రభాకర్ తెలిపారు. ఐదో సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం 1218 మంది విద్యార్థులకు గానూ 1100 మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఘనంగా ఓటరు దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నిష్పక్షపాతంగా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా విధిగా బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం వెంకటేశ్వర కస్తూరిభా కళాక్షేత్రంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నగర పాలక సంస్థ కమీషనర్ హరిత ముఖ్య అతిధులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ,జిల్లా రెవిన్యూ అధికారి వెంకట నారాయణమ్మ ఇతర అధికారులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, బిఎల్ ఓలు, పలువురు విద్యార్థిని విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వకతృ, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, జిల్లా వొకేషనల్ విద్య శాఖాధికారి మధుబాబు, డి.కె.డబ్ల్యూ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఉన్నారు. నావికా దళ యూనిట్ ఎన్.సి.సి,నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ ఆఫీసర్ వినయ్ రామచంద్రన్ ఆదేశాల మేరకు కె..ఎన్.ఆర్ నగర పాలక ఉన్నతపాఠశాల అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ గుండాల నరేం ద్రబాబు ఆధ్వర్యంలో బుధవారం జాతీయ ఓటర్లు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఓటు ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్న రోజే సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందని నెహ్రూ యువకేంద్రం యూత్ ఆఫీసర్ ఏ.మహేంద్రరెడ్డి అన్నారు. నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ ఓటు దినోత్సవం నగరంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు.

పొదలకూరు : మండం పులిక్లు గ్రామ పంచాయతీలో గ్రామ ప్రెసిడెంట్ జి. వి. సుబ్బమ్మ, సెక్రటరీ మాధవి జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.సచివాయం కన్వీనర్ సరోజనమ్మ, వైసిపి నారాయణ రెడ్డి ఉన్నారు.

తోటపల్లిగూడూరు :ఓటు హక్కుపై అవగాహన పెంచి ఓటు హక్కు వినియోగించుకునేలా చేయడమే జాతీయ ఓటర్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని ఎంపిడిఓ కన్నం హేమలత తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపిడిఒమాట్లాడారు. విఆర్‌ఒ శీరం శ్రీనివాసులు మాట్లాడారు. మాజీ జెడ్పిటిసి చిరంజీవి గౌడ్, పంచాయతీ కార్యదర్శి, సచివాల యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

వెంకటాచలం :విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో బుధవారం ఓటర్ల అవగాహన కార్యక్రమం ప్రొఫెసర్ విజయ ఆనంద్ కుమార్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జిఎం సుందరవల్లి హాజరయ్యారు. ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.. విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి రామచంద్ర రెడ్డి, వెంకటచలం తహశీల్దార్ కృష్ణ మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే సునీత , ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

కందుకూరులో...

మాట్లాడుతున్న జెసి కూర్మనాథ్

ఉలవపాడు : ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి, కళాశాల రాజనీతి విభాగం అధాపకులు ఏ. మునిశంకర స్వామి మాట్లాడారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు : జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఆర్‌డిఒ ఆఫీస్ వద్ద నుంచి పట్టణంలో విద్యార్థులతో ఓటుపై అవగాహన కలిపిస్తూ బుధవారం ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ శోభిక, డీఎస్పీ కండే శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ ,ఎంఆర్‌ఓ సీతారామయ్య పాల్గొన్నారు.

టిఆర్ఆర్‌లో...

కందుకూరు: 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం కందుకూరు టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ అధ్యక్షత వహించారు. విద్యార్థులకు 'ఎన్నికల వ్యవస్థ–ఓటు హక్కు' పై క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. అధ్యాపకులు కె మాల కొండయ్య, కె సుజాత, నరేంద్ర, ఏడుకొండలు, సిహెచ్ శంకరరావు, రామాంజనేయులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఓటర్ దినోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది వి సుధను అభినందించారు.

ఇదేమి ఖర్మ మన రాష్టానికి...

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వర రావు సూచనలతో బుధవారం పట్టణంలోని 20వ వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వార్డు నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు అధ్యక్షులు వడ్లమూడి చెంచునారాయణ, వార్డు నాయకులు వలేటి వెంకటేశ్వర్లు నజీర్ భాష, జిలాని, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర నాయకులు మధు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు షరతులు సరికాదు

ప్రజాశక్తి -కందుకూరు :యువనేత నారా లోకేష్ పాదయాత్రను అడ్డుకోటానికి సాధ్యంకాని షరతులు, నిభందనలు విధిస్తున్నారని టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ మండిపడ్డారు. లోకేష్ పాదయాత్రకు షరతులు విధించిన నేపథ్యంలో షేక్ రఫీ ఓ ప్రకటనలో లోకేష్ పాదయాత్ర కోసం విధించిన షరతులను ఖండించారు.

'ఆనం'పై 'నేదుమల్లి' కామెంట్స్

రాపూరు :వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డిపై నేదుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి రాజకీయ విమర్శలు చేశారు. స్థానిక టీజీపీ అతిథి గహంలో వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నేదురుమల్లి రామకుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. రాపూర్‌లో నిర్వహించాల్సిన గ్రీక్స్ పోటీలను సమయభావం వల్ల మౌలిక వసతులు రాపూరు నుంచి నెల్లూరుకు మార్చారని, తన సొంత ఖర్చులతో వాహనాలు ఏర్పాటు చేసి క్రీడాకారులను నెల్లూరుకి తరలిస్తామన్నారు. ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి పార్టీని విడిచిపెట్టి తన నిర్ణయం ఏమిటో నిర్ణయించుకోవాలన్నారు.

కలెక్టర్, ఎస్‌పిలకు అవార్డులు

గవర్నర్ నుంచి స్వీకరణ

అవార్డు అందుకుంటున్న కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

విజయవాడలో జరిగిన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ నుంచి కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు స్వీకరించారు. ఆత్మకూరు ఉప ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించినందుకు తనకు ఈ గౌరవం దక్కిందన్నారు. జిల్లాలో ఆత్మకూరు నియోజకవర్గానికి నిర్వహించిన ఉప ఎన్నికలను సమర్థ వంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన ఎస్‌పి సిహెచ్ విజయరావుకు రాష్ట్ర ఎన్నికల సంఘం స్పెషల్ క్యాటగిరీ అవార్డు–2022ను బహుకరించింది. ఈ పురస్కారాన్ని విజయవాడలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ చేతుల మీదుగా అందుకోనున్నారు.

అవార్డు అందుకుంటున్న ఎస్‌పి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి -కందుకూరు :ఎపిటిఎఫ్ కందుకూరు జోన్ కమిటీ సమావేశం స్థానిక కార్యాలయంలో బుధవారం జరిగింది. జోన్ పరిధిలోని ఐదు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమావేశంలో పాల్గొని చర్చించారు. పిఆర్‌సి గడువు పూర్తి కావస్తున్నందున కొత్త వేతన సవరణ కమిషన్ నియమిం చాలన్నారు. ఏపీటీఎఫ్ నాయకులు ఎస్‌డి మునీర్ బాషా, ఏ వెంకటేశ్వర్లు ,ఎస్కె ఖదర్ భాషా పాల్గొన్నారు.

పన్ను వసూళ్లు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలో వాణిజ్య ప్రకటనల ప్రదర్శన పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ హరిత ఆదేశించారు. బుధవారం కార్పోరేషన్ కార్యాల యంలోని కమిషనర్ ఛాంబర్ లో పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'అపోలో'లో 'లివర్ క్లినిక్' ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :లివర్ వ్యాధులతో బాధపడే వారికి అత్యాధునిక వైద్య సేవలఅందించేందుకు నగరంలోని అపోలో ఆస్పత్రిలో ప్రత్యేకంగా లివర్ క్లినిక్లను ప్రారంభిం చినట్లు వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాం సతీష్ తెలిపారు. బుధవారం నగరంలోని అపోలో వైద్యశాలలో ఏర్పాటు విలేకర్ల సమావేశంలో డాక్టర్ శ్రీరాం సతీష్, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జన్ డాక్టర్ ఎలెన్ కుమారన్, గ్యాస్ట్రోంతరాలజిస్టు డాక్టర్ హిమబిందు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నిపుణులైన వైద్యులు, నిరంతరం రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వహించే సిబ్బందితో అపోలో లివర్ క్లినిక్ అందుబాటులోకి తీసుకోచ్చామన్నారు. ప్రతి ఒక్కరికి శరీరంలో లివర్ ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అపోలో హాస్పిటల్స్ సిఈఓ నవీన్ కుమార్ అపోలో హాస్పిటల్స్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ మాట్లాడారు.

రూ. 60 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కందుకూరు : ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సూచన మేరకు అంకమ్మ తల్లి ఆలయం అర్చక స్వామి రవి కుటుంబానికి రూ. 60 వేలు ఆర్థిక సాయం అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు బుధవారం అందజేశారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యుడు తలపనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత కొన్ని రోజుల కిందట అర్చకుడు రవి కుమారుడు అనిల్ మరణిం చాడన్నారు. అర్చక స్వామి వాసు కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందువల్ల ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు అందరం కలిసి రూ. 60 వేలు ఆర్థిక సాయాన్ని అందించామన్నారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, మాదాల మాల్యాద్రి, ఆవుల మాధవరావు పాల్గొన్నారు.

పాముకాటుకు యువకుడు మృతి

ప్రజాశక్తి -కందుకూరు :సెల్ఫీ మోజులో పాము కాటుకు గురై ఓ యువకుడు మతి చెందిన ఘటన మంగళవారం రాత్రి కందుకూరు పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాళ్లూరు మండలం, బొద్దకూరుపాడు గ్రామానికి చెందిన మణికంఠ రెడ్డి పట్టణంలోని కోవూరు రోడ్డులో జ్యూస్ షాప్ నిర్వహిస్తున్నాడు. మంగళవారంఆ ప్రాంతానికి పాములు ఆడించేవారు వచ్చారు. ఆ పామును మెడలో వేసుకొని సెల్ఫీ తీసుకుంటున్న సమయంలో మణికంఠ రెడ్డి పాముకాటుకు గురైయ్యాడు. స్థానికులు వెంటనే అతన్ని ఒంగోలు రిమ్స్ తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

చంద్రబాబునాయుడుని కలిసిన ఇంటూరి రాజేష్

ప్రజాశక్తి -కందుకూరు :మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కందుకూరు నియో జకవర్గ పార్టీ పరిస్థితిపై చర్చించారు.

చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఇంటూరి రాజేష్

ఉత్తమ బిఎల్‌ఒగా మాధవి

వలేటివారిపాలెం :మండలంలోని బడేవారిపాలెం పంచాయితి కార్యదర్శిగా పని చేస్తున్న మర్రిపూడి మాధవి ఉత్తమ బిఎల్‌ఒగా ఎంపికయ్యారు. ఆమెను ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్, తహశీల్దార్ కెవిబిటి సుందరమ్మ అభినందించారు. విధుల పట్ల బాధ్యతగా పని చేస్తూ, తోటి ఉద్యోగులకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. మాధవి ఉన్నతాధికారుల చేతులమీదుగా బుధవారం అవార్డును అందుకున్నారు.

పాఠశాలలో పరిశీలన

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి కె రవికుమార్ బుధవారం పరిశీలించారు. పోలినేనిచెరువు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు.

రాపూరు : మండలంలోని గోనపల్లి ఉన్నత పాఠశాలను ఆర్‌జెడి బుధవారం సందర్శించారు.ఆ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నాడు-నేడు పనులు విద్యార్థిని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

పలుచోట్ల జాతీయ ఓటర్ల దినోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం తహశీల్దార్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ ఓటర్లైన విశ్రాంత మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, రిటైర్డ్ టీచర్ వెంకరమణయ్యను పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. మండలంలోని స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి నియోజకవర్గ స్థాయికి జిల్లా, మండల స్థాయిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నాగమణి, డిప్యూటీ తహశీల్దార్ ఆనందరావు, ఎస్ఐ విశ్వనాథరెడ్డి, ఆర్ఐ సురేంద్ర, ఎఎస్ ఒ రామ కిషోర్, ఎంఆర్‌సి రాజేంద్రకుమార్, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ ఓటర్ల దినోత్సవం హెడ్మాస్టర్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఫ్లెక్స్ చేతిలో పట్టి సాంగ్స్ వినిపించారు. అలాగే వ్యాస రచనలు, డిబేట్లు నిర్వహించారు. గురువారం బహుమతులు అందజేస్తామన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో 13వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ సుభద్రమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్ పెంచలయ్య, ఎఎస్ఒ, రాజేంద్ర, జూనియర్ అసిస్టెంట్ రవితేజ, వికలాంగుల రావులయ్య, చిన్నమ్మ, ఎన్నికల ఉద్యోగి విశ్వనాథ్, ఆటెండర్ శ్రీదేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఒక సీనియర్ ఓటరును సన్మానించారు. డిప్యూటీ తహశీల్దార్ వెంకటేష్, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డ్వామా పీడీ వెంకటరావు పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ షేక్ అహ్మద్‌బాషాను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బాలికలను కాపాడుకోండాం అనే అంశంపై మండలస్థాయిలో జరిగిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో అప్పసముద్రం ఉన్నత పాఠశాల విద్యార్థి పి.నిశ్చిత ద్వితీయ బహుమతి వ్యాసరచనలో డి.ప్రదీప్తికి తృతీయ బహుమతి వందుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, ఎఓ షేక్ మస్తాన్‌వలీ, ఎసిఐ అంకయ్య, విద్యార్థులు, విలేకరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కావలి : డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా అధ్యాపకురాళ్లు సుజల, శ్రీలత, చంద్రశేఖర్, జె.వెంకటేష్, ఎ.ఐ. జి.రమేష్‌బాబు, ఇతర అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కావలి : 6వ వార్డులో బుధవారం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, పోతుగంటి అలేఖ్య, గుత్తికొండ కిషోర్ బాబు, చలంచర్ల రాజా, కత్తి సుధాకర్, దేవరకొండ వెంకటేశ్వర్లు, రమణ, పోతుగంటి శ్రీకాంత్, తాళ్లూరు సుధాకర్ నాయుడు, ఉప్పాల మాలకొండయ్య, నెలటూరు శ్రీనివాసులు, బండ్ల తిరుపతి ఉన్నారు.

మహిళకు ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం ఇందిరా నగర్లో నివాసం ఉంటున్న కె.ప్రతాప్ భార్య కె.లలితకి కిడ్నీలో రాళ్లను తొలగించడంకు సంయుక్త సేవాసంస్థ సభ్యులు అందజేసిన రూ.11,111 సంస్థ అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో బుధవారం సంస్థ సభ్యులు ఎం.ఐజాక్ బాబు, ఎం వి ఎస్ ప్రసాద్ రావు అందజేశారు. లలిత భర్త ప్రతాప్ మాట్లాడుతూ తన భార్య ఆరోగ్యం గురించి తెలియజేసిన వెంటనే స్పందించి, సాయం అందజేసిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

'వ్యక్తిత్వ వికాస్'పై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో బుధవారం నాయకత్వ లక్షణాలు వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై ప్రథమ బిటెక్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ అంతర్జాతీయ జీవిత నైపుణ్యాల శిక్షకులు వ్యక్తిత్వ వికాస నిపుణులు జీవి నరసింహారావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల సెక్రటరీ ఎన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం అంశంపై అవగాహన కల్పించే లక్షణాలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ టి.ఎన్.వి.ఎల్.ఎన్ కుమార్, సింహపురి సాంస్కృతిక సమాఖ్య అధినేత రాంజీ,తదితరులు పాల్గొన్నారు.

సిసిరోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-సీతారామపురం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమీప రహదారి నుండి బెస్త కాలనీకి పోవు రహదారి సుమారు 170 మీటర్లు నూతన సిసిరోడ్డు నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ కొడవటికంటి భాగ్యమ్మ ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా బెస్ట్ కాలనీవాసులు పడుతున్న రహదారి సమస్యకు పరిష్కారం దొరికింది. చిన్నపాటి వర్షం పడినా బురదలో నడవలేక నరకయాతన అనుభవిస్తున్నామని సర్పంచ్ భాగ్యమ్మ చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణం చేపట్టి పనులు జరపడం ఎంతో సంతోషంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. ఆర్థికంగా పంచాయతీ ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అప్పులు చేసి మరీ రోడ్డు నిర్మాణాలు చేపట్టడంతో సర్పంచ్‌కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో పంచాయతీలో కొన్నిచోట్ల మరో కొన్ని సిసి రోడ్ల పనులను చేపడతామన్నారు. అనంతరం రోడ్డు నిర్మాణ పనులను పిఆర్ ఎఇ తిరుమలయ్య పరిశీలించి రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.

ఫుట్‌బాల్ క్రీడాకారులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నుండి ఫుట్‌బాల్ జట్టుకు అండర్-17, అండర్-14కు ఎంపికైన క్రీడాకారులకు వెంకటేశ్వర ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ ప్రణీత్ సొంత నిధులతో క్రీడాసామాగ్రి అందజేశారు. ఆత్మకూరు పట్టణం 15వ వార్డు వైసిపి సచివాలయ కన్వీనర్ టి అది నారాయణ డాక్టర్ ప్రణీత్‌లకు ఈ క్రీడాకారుల విషయాన్ని తెలియజేయడంతో వెంటనే ఆయన స్పందించారు. రూ.10వేలు విలువ చేసే క్రీడా సామాగ్రిని అండర్-17 క్రీడాకారులు ఎన్.నాని, జి.శివమణి, అండర్-14 క్రీడాకారులు ఎస్.రాహల్, డి.సందేశ్, బి.ప్రణీత్ లకు బుధవారం అందజేశారు. ఇంకేమైనా అవసరమైతే తనను సంప్రదించాలని సహాయం అందజేస్తానని డాక్టర్ ప్రణీత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కుమార్, వైసిపి నాయకులు తోడేటి అశోక్, ఫుట్‌బాల్ కోచ్ కనిష్క, చక్రవర్తి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం నాగులవారం అరుంధతీయవాడకు చెందిన ఆనందరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం కాంద్ర సతీష్‌నాయడు యువనేస్తం సభ్యులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికీ కాంద్ర సతీశ్ నాయడు యువ నేస్తం సభ్యులు వారి కుటుంబానికీ సతీష్ నాయుడు ఆదేశాల మేరకు కొంత ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పిట్ల ప్రతిష్, కాంద్ర వేణు, అశోక్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీల ధర్నా

కావలిలో...

ప్రజాశక్తి-కావలి : పట్టణ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బుధవారం అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహనా బేగం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ఆందోళనలు జరుగుతున్నాయని, అందులో భాగంగా ఆందోళన చేస్తున్నామని తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదని, గ్రామాలలో నెట్ సౌకర్యం లేనందున ప్రభుత్వం మాత్రం ముఖ హాజరు తప్పనిసరిగా తీసుకోవాలని ఒత్తిడి తెస్తుందని తెలిపారు. పనిచేయని ఫోన్లతో నెట్ బ్యాలెన్స్ లేక యాప్‌లు డౌన్లోడ్ కాక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీన్ని ప్రభుత్వం పట్టించుకోవట్లేదని అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆందోళనలు కొనసాగుతున్నాయని, ఫిబ్రవరి 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన కొనసాగుతుందన్నారు. ఈ ఆందోళనకు జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనెఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. రిటైర్డ్ అయిన వారికి వారి జీతంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, చనిపోయిన వర్కర్ల కుటుంబాలకు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. పెండింగ్ జీతాలు బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విజయలత, సుకన్య, సుభాషిణి, రఘురావమ్మ, టి.అరుణ, బిందు, పెంచలమ్మ, రజిత, ఆయిషా, మల్లికా జ్యోతి, ఆర్.పద్మావతి, కళావతి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యువిటీ ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని కోరుతూ మండలంలోని సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా టిపి గూడూరు మండల కార్యదర్శి మస్తానమ్మ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్, ఇందుకూరుపేట, టిపి గూడూరు మండలాల అంగన్‌వాడీ వర్కర్లు కొన్ని డిమాండ్‌తో అంగన్‌వాడీ వర్కర్లు పెద్ద ఎత్తున నినాదాలతో ఐసిడిఎస్ కార్యాలయాన్ని హోరెత్తించారు. అనంతరం సిడిపిఒ హేనసుజన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వర రావు, అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు శారద, స్వర్ణలత, సుగుణ, నెల్లూరు రూరల్ అంగన్‌వాడీలు శ్రీదేవి, పద్మ, నాగభూషణమ్మ, నారాయణరెడ్డిపేట అంగన్‌వాడీలు ఉమా, సుభాషిణి, నీరజ, అల్లీపురం వర్కర్లు, టిపి గూడూరు వర్కర్స్ టి.భాగ్యలక్ష్మి, అంబాపురం వర్కర్లు రత్నమ్మ, చారమ్మ, సిఐటియు నాయకులు నాగేశ్వర రావు, లీగల్ అడ్వైజర్ శ్యామ్‌రెడ్డి, గంగపట్నం ఆటోస్టాండ్ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అంగన్‌వాడీలకు కనీస వేతనం, ఫేస్ యాప్ రద్దు చేయాలని, కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని, లబ్ధిదారులకు ఇచ్చే పౌష్టికాహారం క్వాంటిటీ పెంచాలని వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, అంగన్వాడీలకు సెంటర్లు పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని కోరుతూ బుధవారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు నినాదాలు చేసి నిరసన తెలియజేశారు. సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, అంగన్‌వాడీల ప్రాజెక్టు కార్యదర్శి పి.రాధమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు కె.రమణమ్మ, కె.సుజాత, సుప్రజ, విజయమ్మ, మస్తానమ్మ, పద్మావతి, విజయలక్ష్మి, విజయమ్మ, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి : ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తమకు కనీస వేతనాలు సిఐటియు, రైతుసంఘం నాయకులు కాకు.వెంకటయ్య మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు కనీస వేతనం రూ.26వేలకు పెంచి, ఫేస్‌యాప్‌లు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తల అధ్యక్షులు రజియా, కార్యదర్శి లక్ష్మి, సెక్టార్ లీడర్స్ ఉమా మహేశ్వరి, మహాలక్ష్మి, వసుంధర, సుజాత, రైతు సంఘం నాయకులు సిఐటియు మండల కార్యదర్శి ఈర్ల.తిరుపతయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : దీర్ఘకాలంగా కాలకంగా పెండింగ్‌లోని తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం సిడిపిఒ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కార్యదర్శి ఎల్‌వి శేషమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పలుమార్లు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించుకున్న అవి అలాగే ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేసినా ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వరి, కవిత, విజయభారతి, వజ్రమ్మ, సుభాషిణి, ప్రసన్న, శైలజ, వెంకట రమణమ్మ, పద్మలత పాల్గొన్నారు.

బుచ్చిలో...

కోవూరులో...

ప్రజాశక్తి-కోవూరు : అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలని పేస్ యాప్ రద్దు చేయాలని.. డిమాండ్ చేస్తూ.. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు బుధవారం కోవూరు ప్రాజెక్టు కార్యాలయం వద్ద భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించనప్పుడు వారికి ఫేసు యాప్ పెట్టడం దారుణమన్నారు. కార్యక్రమంలో కోవూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్లు, అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి

నేటి నుంచి 'విష్ణు శంఖారావం'

ప్రజాశక్తి - కావలి

అల్లూరు మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీలతో సంబంధం లేకుండా తానే సొంతంగా గ్రామాలు తిరిగి తాను ఆఖరుసారిగా ఎంఎల్ఎగా పోటీచేస్తున్నట్లు, ప్రజల్లో తిరిగి, ఓటర్ల సానుభూతిని పొందేందుకు "విష్ణు శంఖారావం" పేరుతో గురువారం నుండి ప్రచారం సాగించనున్నారు. ఈ మేరకు బుధవారం కావలిలోని ఆయన సొంత కార్యాలయంలో తన అనుచరులు అనంతరాజు బాలకృష్ణంరాజు, గోసల గోపాలరెడ్డి, పూనూరు మురళీధర్‌రెడ్డి, అనుమోలు శెట్టి శివ, దరిశి సురేష్ తదితర అనుచరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అల్లూరు నియోజకవర్గంలో ఎంఎల్ఎగా గెలిచానని తెలిపారు. ఆతరువాత అదే పార్టీలో ఉంటూ పలువురి గెలుపుకోసం కృషి చేశామన్నారు. 2014లో కావలి నియోజకవర్గం నుండి పోటీ చేశానన్నారు. 2019లో నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు టిడిపి టిక్కెట్‌మీద కావలి నియోజకవర్గంలో పోటీచేసి దాదాపు 84వేల ఓట్లను పొందగలిగామన్నారు. ఎన్నికల సమయం నుండి నేటి వరకు తనను టిడిపి పట్టించుకోలేదని, కనీసం తనకు, తన అనుచరులకు పార్టీ సభ్యత్వం కూడా కల్పించలేదన్నారు. చివరకు దిశా నిర్దేశం కోసం తాను రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నానని, తనకు ఇదే ఆఖరు ఎన్నికగా పేర్కొంటూ, తనను గెలిపించాలని ఓటర్లను కోరతామన్నారు. గ్రామగామాలు తిరిగి, ప్రజల సమస్యలను విచారిస్తానని, వాటి పరిష్కారం కోసం అవసరమైతే పోరాటం చేస్తామని తెలిపారు. తాను పదవిలో ఉన్నా, లేకపోయినా తన అనుచరుల కోసం తిరిగినపుడు అధికారులు పార్టీలకతీతంగా తనకు సహకరించారన్నారు. తన అనుచరుల నిర్ణయం మేరకు పార్టీలతో సంబంధం లేకుండా కనీసం సంవత్సరం రోజుల వ్యవధిలో తాను స్వంతంగా ప్రజలను కలుసుకుంటున్నానని, తాను తనజీవితంలో ఆఖరుసారిగా ఎంఎల్ఎగా పోటీచేస్తానని, తనకు సహకరించాలని ప్రజలను కోరారు.

కళాకారులతో సమాజంలో చైతన్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

సమాజాన్ని చైతన్య పరిచేది కళాకారులేనని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య తెలిపారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన పిఎన్ఎం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేకమంది కళాకారులు ప్రజలను చైతన్య పరుస్తూ అనేక సమస్యలను ప్రభుత్వాలు దృష్టికి తీసుకొస్తూ అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. జిల్లాలో అక్షరాస్యత, సారా, నీరు-మీరు, ఉద్యమాల ద్వారా ప్రజల చైతన్య పరిచి జిల్లాలోని రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. అందుకు అనేక మంది కవులు, రచయితలు ఉన్నం బసవయ్య, కట్టా గోపాల్ రెడ్డి అనేకమంది పేద కళాకారులు సేవలు అందించారన్నారు. వారి వారసులుగా జిల్లాలోని అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాల్సిన బాధ్యతమనపై ఉందన్నారు. కళాకారులకు రావాల్సిన గుర్తింపు కార్డులు, పెన్షన్లు, ఇళ్ల నిర్మాణం, నివాస స్థలాలు వారికి ప్రభుత్వం ద్వారా ఇవ్వలేదన్నారు. ఇతర రాయితీలు సాధించుటకు ప్రభుత్వం దష్టి కి తీసుకుపోవాలని, కళాకారులందరిపై ఉందని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు చలంచర్ల వెంకట రత్నయ్య, జాలది కన్నయ్య, ఆనంద్ కుమార్, విజయమ్మ, రమణమ్మ, మునుస్వామి, ఏడుకొండలు, వెంకటకృష్ణ, నారాయణ, రమణయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గండవరపు శేషయ్య

ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి అక్రమంగా తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాల రద్దు కోసం విద్యుత్ చట్ట సవరణ బిల్లు ఉపసంహరించాలనే ఉద్దేశంతో గురువారం నిర్వహించే ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘాల నాయకులు గంటా లక్ష్మీపతి, లక్కు కృష్ణప్రసాద్, కృష్ణమోహన్ తెలియజేశారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఆత్మకూరు పట్టణంలో ఆర్‌టిసి డిపో నుండి ట్రాక్టర్లతో ర్యాలీ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.

మిరప పంట పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం : సీతారామపురం బిట్-2 రైతు భరోసా కేంద్రం పరిధిలోని సంగసానిపల్లి గ్రామంలోని మిరప పంటను ఉద్యానవనాధికారి షహీల్ బుధవారం పరిశీలించారు. రైతులు మిరప పంటపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. మిరప సాగు చేసిన రైతులు పంటలో పసుపు రంగు, నీలిరంగు జిగురు అట్టలను ఉంచాలన్నారు. రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వివిఎ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సిపిఎం, కెవిపిఎస్ నేతల పర్యటన

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలో వరుసగా దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ గురువారం సిపిఎం, కెవిపిఎస్ నాయకులు పర్యటించనున్నట్లు సిపిఎం నాయకులు తెలిపారు. దళితులకు అండగా ఉండాల్సిన పోలీసులు అధికార పార్టీ నేతలకు కొమ్ము కాస్తూ దళితులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. మండలంలో మానవుల హక్కుల ఉల్లంఘన జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు, సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పెనుమలు మధు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి దగదర్తి మండలంలో పర్యటించనున్నట్లు తెలియజేశారు.

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-కోవూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జొన్నవాడలో కామాక్షమ్మ తల్లి పరమేశ్వరుని ఆశీర్వాదం తీసుకొని పడుగుపాడులో ప్రారంభించారు. ఇప్పటికీ 2023 జనవరి 25కి 100 రోజులు పూర్తయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 56 వేల గడపలు తిరగడం చాలా గొప్ప కార్యక్రమం అని అన్నారు. కార్యక్రమంలో డిఎబి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జెడ్‌పిటిసి కవరిగిరి శ్రీలత, ఎంపిపి తుమ్మలపెంట పార్వతి, వైస్ ఎంపిపి శివుని నరసింహారెడ్డి, కోటంరెడ్డి దినేష్ రెడ్డి, సర్పంచ్ చౌటూరు లక్ష్మీనారాయణ, తహశీల్దార్ పద్మజ, ఎంపిడిఒ శ్రీహరి, సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గొట్టిపాటి కొండపనాయుడు వర్ధంతి

ప్రజాశక్తి-కావలి

గొట్టిపాటి కొండపనాయుడు 21వ వర్ధంతి సందర్భంగా బుధవారం "గొట్టిపాటి కొండపనాయుడు ఛారిటబుల్ ట్రస్ట్" జ్యోతి బాబూరావు ఆధ్వర్యంలో ఆయన కాంస్య విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పలు పార్టీల నాయకులు పూలమాలేసి, ఘనంగా నివాళులర్పించారు. కావలి నియోజకవర్గంలో కొండపనాయుడు చేసిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందించిన సేవలను గురించి వక్తలు కొనియాడారు. ఆయనతో రాజకీయాల అనుబంధం ఉన్న సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం జిల్లా నాయకులు పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ గొట్టిపాటి కొండపనాయుడు చిరస్మరణీయుడన్నారు. ఎప్పుడు రాజధానికి పోయినా నాప్రజలకు రోడ్లివ్వండి!, నీళ్ళివ్వండి! సమస్యలు పరిష్కరించండి! అంటూ ప్రతి మంత్రిని ప్రాథేయపడి, సమస్యల పరిష్కారం కోసం పోరాడాడే తప్ప, ఎప్పుడూ తన గురించి అడగలేదన్నారు. ఉత్తర కాలువ కోసం రైతుల కోసం మెట్ట ప్రాంతాల్లో రైతుల కోసం పోరాడారన్నారు. మారుతున్న పరిస్థితుల్లో ధనమే పరమావధిగా భావిస్తున్న రోజుల్లో తన స్వార్థం చూసుకోకుండా ప్రజలకోసం అంకితమై పనిచేశారని వివరించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలెపాటి సుబ్బానాయుడు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, మాజీ ఎంఎల్ఎలు కొమ్మి లక్ష్మీనాయుడు, కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, టిడిపి, వైసిపి, బిజెపి, తదితర పార్టీల నాయకులు, కొండపనాయుడు అభిమానులు, ట్రస్ట్ సభ్యులు, పాల్గొని నివాళులర్పించారు.

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని గట్టుపల్లి గ్రామంలో మాజీ ఎంఎల్ఎ గొట్టిపాటి కొండప నాయుడు 21వ వర్ధంతిని ఆయన అభిమానులు, మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొల్లా రాధాకృష్ణ, అంబటి ప్రసాద్ నాయుడు, తలపనేని మధు నాయుడు, మోదేపల్లి మాలకొండయ్య పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే క్రిమినల్ కేసులు తప్పవని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి.వెంకట్రావు హెచ్చరించారు. బుధవారం స్త్రీశక్తి భవనంలో ఉదయగిరి, సీతారాంపురం మండలాల పరిధిలోని ఉపాధి సిబ్బందితో ఆయన సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ క్షేత్ర, సాంకేతిక సహాయకులు సమన్వయంతో పనిదినాలు పెంచాలన్నారు. మండలంలో ప్రతి రోజు 4 వేల మందికి పనులు కల్పించాలని లక్ష్యం ఉండగా ప్రస్తుతం తక్కువ మంది పనులు చేస్తున్నారన్నారు. వారానికే కూలీల ఖాతాలో డబ్బులు పడుతున్నాయన్నా రు. మొక్కలు సంరక్షణ బాధ్యత పంచా యతీల దేనన్నారు. ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, ఇసి శ్రీనివాసులు, ఉదయగిరి, సీతారాంపురం, మండలాల ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

షరతులతో కూడిన అనుమతి హాస్యాస్పదం

ప్రజాశక్తి-ఉదయగిరి

తెగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా.లోకేష్ పాదయాత్రకు పోలీసులు 15 షరతులతో కూడిన అనుమతి మంజూరు చేయటం హాస్యాస్పదమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నెబోయిన.చెంచలబాబు యాదవ్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 27వతేదీన యువగళం పేరుతో కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు చేపట్టదలచిన పాదయాత్రకు పోలీసు శాఖ షరతులతో కూడిన అనుమతి ఇవ్వటం ఉద్దేశపూర్వకమేనని, ప్రజలనుండి వస్తున్న అపూర్వ స్పందన చూసి రాష్ట్ర ప్రభుత్వం భయపడి ఆంక్షలు విధించిందని తెలిపారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి పోలీసు శాఖ అనుమతి ఇవ్వలేదా అని ప్రశ్నించారు. ప్రజల సహకారంతో సాగితీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాదయాత్రకు ఆటంకం కల్పిస్తే ప్రభుత్వం చరిత్ర హీనంగా మిగిలిపోతుందని వెంటనే షరతులు రద్దు చేసి అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న, మండల నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని పెద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో పశువైద్యాధికారి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జనవరి 14 నుండి 9వ తేదీ వరకు జరిగే జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా బుధవారం 8,9వ తరగతి విద్యార్థులకు అంతరించిపోతున్న జంతు జాతులు, సంరక్షణలో మన పాత్ర అనే అంశంపై,భారతదేశం పాడి పశువుల ప్రాముఖ్యత అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 02/2023 **తేది.26-01-2023**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వలేటివారిపాలెం మండలం, నేకునాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని **సర్వేనెంబరు 1246 లోని 102.67 ఎకరముల** విస్తీర్ణంలో సుమారు **7 ఎకరముల చెరువు** లోపల ఉన్న ఎండిపోయిన చిల్లచెట్లు కొట్టుకొని, అమ్ముకునే హక్కును పొందేందుకు **తే28-01-2023ది** న **ఉదయం 11-00 గంటలకు** నేకునాంపురం గ్రామంలోని సచివాలయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవచ్చును.

వేలంపాట షరతులు:-

1. వేలంపాట పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులకు లోబడి జరపబడుతున్నది.
2. పంచాయతీకి బకాయిదారులు వేలంపాట నందు పాల్గొనుటకు అనర్హులు.
3. వేలంపాట నందు పాల్గొనదలచిన వ్యక్తులు రూ.5000/- ధరావత్తును తేది 28-01-2023న ఉదయం 9-00 గంటలలోపు చెల్లించి రశీదు పొంది ఉండవలెను.
4. హెచ్చుపాటదారుని ధరావత్తు తప్ప, మిగిలిన వారి ధరావత్తులు పాట పూర్తయిన వెంటనే వాపసు ఇవ్వబడును.
5. వేలంపాటను ఏ కారణము తెలపకనే ఆపివేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని పంచాయతీ కార్యదర్శికి పూర్తి అధికారం కలదు.
6. మిగిలిన షరతులు పాట కాలమందు తెలపబడును.

సం/- **ఎన్. శ్రీ కళ**
పంచాయతీ కార్యదర్శి, నేకునాంపురం గ్రామం, వలేటివారిపాలెం మండలం

Before The IV Addl. Motor Accident Claims Tribunal: Nellore
M.V.O.P.No. 305 / 2022
Challa Krishtaiah - Claimant
Vs
1. **Shakhapuram Sampurna** and 2 others - Respondents

Notice

To,
R1. Shakhapuram Sampurna, W/o **Thirupathi,** Owner of the **Motor Cycle bearing Reg.No.AP-39-JB-4864,** Residing at D.No. 25-3-600, 6th Street, Nethaji Nagar, Podalakur Road, Nellore City.
R3. Thupili Gireesh, S/o **Venkateswarlu,** Driver of the **Motor Cycle bearing Reg.No.AP-39-JB-4864,** Residing at A-Block, Sundaraiah Colony, Nellore City.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే08-02-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.నరసింహ మూర్తి, బి.కాం., బి.ఎల్.,
ఎస్. శ్రీధర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the III Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 597 / 2021
UCO Bank, rep.by its Branch Manager, Brindavanam, Nellore City - Plaintiff
Vs
Patan Shaheena - Defendant

Notice

To,
Patan Shaheena, W/o Jaleel,
Residing at Flat No. 3913, Block No.E, Y.S.R. Nagar, Kothur, Nellore City, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే02-02-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

CHANGE OF SURNAME

I, SHAIK NEELOFER(Before Marriage) wife of PATHAN SATTAR KHAN, Resident of H.No.18-5-576, Indiramma Colony, Budamagunta Colony, KAVALI SSR Nellore Dist., is hereby declared that I have changed my Surname as
PATHAN NEELOFER KHAN
(after marriage)
hereafter call all purpose in future

Notice U/o -21, R-54 (1) (A)
In the Court of Principal Junior Civil Judge :: Kandukur
E.P.No. 72/2019
O.S.No. 6/2019
of 1st Additional Junior Civil Judge, Ongole.
Gunji Govindulu @ Govindu ... D.H.R.
Versus
Bommireddy Sudhakar Reddy ... J.Dr

To,
Bommireddy Sudhakar Reddy,
S/o **Venkata Subba Reddy,**
R/o D.No. 58-7-1(A), beside B.V.L. Hospital, Santhapeta, Ongole town, Prakasam District.

Notice

Please take notice that my client filed the above said E.P against your property U/o-21,R-54(1) (A) of C.P.C. The above said case is posted on 20-02-2023 for your notice as appearance. So you please attend before the Principal Junior Civil Judge Court, Kandukur about 10.30 A.M. and on that day with out fail. Even in person or through your Advocate. Other wise the matter will be decide in your absence. Hence this notice.

By order of Court.
Date: 20-02-2023.
V. Sridhar Naidu
Advocate, Kandukur.